MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 239 | గురువారం 19 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ఏడాదిలో సాధించిన విజయాలు..

- డిప్యూటీ సీఎం పవన్ ప్రగతి నివేదిక
- ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు

# జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు

- ప్రజలను ఇబ్బంది పెడతారా..
- గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా: సీఎం చంద్రబాబు
- తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు..
- చట్టం తన పని తాను చేసుకుపోతుందని
- ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం
- కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. గురువారం ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రప్పా రప్పా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు సీఎం చంద్రబాబు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు - మిగతా3లో

# ఏడాదికే తీవ్ర వ్యతిరేకత.. చంద్రబాబులో భయాందోళన

- నా పర్యటనలకు తీవ్ర ఆంక్షలు ఎందుకు
- కుప్పంలో అప్పు చెల్లించలేదని మహిళను చెట్టుకు కట్టేసి దాడి
- రైతులకు సాయం ఏది
- పుష్ప సినిమా డైలాగ్‌లకు కేసులు పెడితే ఎలా?
- సాక్షి కార్యాలయాలపై దాడులు ఎందుకు
- మీడియా సమావేశంలో మాజీ సీఎం వైఎస్ జగన్



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజల్లో తీవ్ర అసహనం నెలకొంది. అందుకే ఆయ నకు భయం చుట్టుకొని తమ అసహనాన్ని ప్రదర్శిస్తూ వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ సీఎం, వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై గురువారం తాడేపల్లిలోని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర లేపుతూ - మిగతా3లో

# దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?

- వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉంది
- ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీదు ప్రమాణం చేసి నిజం చెప్పాలి
- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.
- “కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు.



# సేవ్ ఆర్డీటీ.. ప్రజల నుంచి అనూహ్య స్పందన





- మాజీ ఎంపీ రంగయ్య పాదయాత్రకు బాసటగా ప్రజలు
- 16 రోజులు 219 కిలోమీటర్లు పాదయాత్ర
- విన్సెంట్ ఫెర్రర్ సేవలను కొనియాడిన జనం
- పార్టీలకు అతీతంగా అందరూ కలిసి వచ్చి ఆర్డిటిని కాపాడుకుందాం
- మాజీ ఎంపీ తలారి రంగయ్య

VicenteFerrer
Rural Development Trust



# సేవ్ ఆర్డీటీ.. ప్రజల నుంచి అనూహ్య స్పందన



**(అంకుశం ప్రతినిధి, కళ్యాణదుర్గం, జూన్ 19):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం లో 16 రోజులపాటు 20019 కిలోమీటర్లు సేవ్ ఆర్డిటి పేరుతో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేసిన పాదయాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి విన్సెంట్ ఫెర్రర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలందరూ గుర్తు చేసుకున్నారు అధికార పార్టీ నేతలు పోలీసుల సహకారంతో సేవా డిటి పాదయాత్రని అడ్డుకోవాలని చూసిన ప్రయత్నం జనం నుంచి వ్యతిరేకత తిరుగుబాటు రావడంతో భయపడ్డారు ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు ఐకమత్యంతో కలిసికట్టుగా ఆర్డిటిని కాపాడుకునేందుకు ముందుకు రావాలని అందరం కలిసి పోరాడుదాం అని తలారి రంగయ్య పిలుపునిచ్చారు పాదయాత్రకు అన్ని విధాల సహకారం అందించిన కళ్యాణ్ దుర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ప్రతి రాత్రి ప్రతి పగలు తన వెంట నడిచిన కార్యకర్తలు ప్రజలు అదేవిధంగా ప్రతి గ్రామంలో తనకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తలారి రంగయ్య అన్నారు భవిష్యత్తులో ఆర్డిటి కోసం మరింతగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆర్డిటి సేవలు జిల్లాలో కొనసాగే అంతవరకు తన పోరాటం కొనసాగుతుందని అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు మేధావులు మీడియా మిత్రులు తనకు సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తలారి రంగయ్య అన్నారు

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు (ఆర్డీటీ)కి విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగానికి సంబంధించిన అనుమతులను ఎఫ్‌సీఆర్‌ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) కింద కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడంతో పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయని వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏను పునరుద్ధరించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్రమోదీపై ఒత్తిడి తీసుకొచ్చి కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు మిగిలిన ప్రాంత పేదలను ఆదుకోవాలని కోరుతు మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్రకు అనంత వెంకటరామిరెడ్డి గురువారం సంఘభావం ప్రకటించారు. ఆర్డీటీ పరిరక్షణ కోసం సేవ్ ఆర్డిటీ పేరుతో కళ్యాణదుర్గం వైకాపా సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర 16 రోజులపాటు 219 కిలోమీటర్లు పైగా సాగింది. గురువారం కళ్యాణదుర్గం మండలం గూబన పల్లి నుండి ప్రారంభమైన పాదయాత్ర కళ్యాణ దుర్గం వద్ద ముగిసింది. ముగింపు పాదయాత్ర బహిరంగ సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోగా, సేవ్ ఆర్ డి టి పాదయాత్రను పోలీసులు అడుగడుగునా అడ్డగించడంతో కళ్యాణదుర్గం బళ్లారి రోడ్డుపై మాట్లాడిన వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ఇలా చేయడం సరికాదని ఖండించారు. చేతనైతే సహాయం చేయాల్సింది పోయి అడ్డగింపులు చేయడమేంటని ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తలారి రంగయ్య చేపడుతున్న పాదయాత్రకు అన్ని ప్రజాసంఘాలతో పాటు, విశేష ప్రజాదరణ లభించిందన్నారు. ఈ పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఆర్డిటీ ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయించే విషయంలో సీఎం చంద్రబాబు ఎందుకు ప్రధాని నరేంద్ర మోడీని అడగలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆర్డిటి వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించకుండా పోలీసులు అడ్డుకోవడం చాలా దారుణమన్నారు. కళ్యాణదుర్గం నియోజవర్గ చరిత్రలో ఇదొక చీకటి రోజని తెలియజేశారు. దీంతో పాదయాత్ర మధ్యలోనే వారు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి వైసీపీ నేతలు పలువురు ప్రజలు నివాళులర్పించారు. పాదయాత్రలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పార్లమెంట్ ఇన్ ఛార్జ్ నరేష్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి, మడకశిర ఇంచార్జ్ ఈరలకప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదికే తీవ్ర వ్యతిరేకత.. చంద్రబాబులో భయాందోళన

-మొదటిపేజీ తరువాయి

వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు. గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్టు రప్పారప్పా నరుకుంతాం.. అని పుష్ప సినిమా డైలాగులు, పుష్పా సీన్లు, తగ్గేదేలే పుష్పా అని మేనరిజరం ప్రదర్శించినా కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, పాలనా వైఫల్యాలు, మోసాలు, అబద్ధాల మధ్య పాలన కొనసాగిస్తున్నారు. సంవత్సరం తిరిగే నాటికల్లా ఒక ప్రభుత్వం ఇంత తీవ్రమైన వ్యతిరేకత ప్రజల్లో చోటు చేసుకోవడం అన్నది బహుశా దేశ చరిత్రలోనే తక్కువ, అరుదైన పరిస్థితులేమో. అంత తీవ్రమైన వ్యతిరేకత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద కనిపించిన పరిస్థితులు. ఇలాంటి నేపథ్యంలో చంద్రబాబు నాయుడు తాను చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్, చంద్రబాబు నాయుడు గారి ప్రతి మాటలోనూ అసహనం కనిపిస్తోంది. అందుకే నియంతగా తాను మారి, అణిచివేత అన్న పదానికి నిజంగా ఒక నిర్వచనంగా చంద్రబాబు నాయుడు తయారయ్యారు. సత్తెనపల్లి పల్నాడు ఏరియాలో నా పర్యటన నిజంగా ఒక కర్ఫ్యూ పరిస్థితుల మధ్య జరిగింది. ఆశ్చర్యం కలిగించే విషయం. అసలు ప్రజలను, లేదా మా పార్టీ కార్యకర్తల్ని పరామర్శించడం అన్నది ఒక ప్రతిపక్ష నాయకుడు చేస్తే తప్పా అని అడుగుతున్నా? చంద్రబాబును సూటిగా ఈ ప్రశ్న అడుగుతున్నా. ఎందుకు ఇన్నిన్ని ఆంక్షలు పెట్టాలి? ఎందుకు పోలీసుల్ని ఎక్కడ పడితే అక్కడ పెట్టి ప్రోగ్రామ్ కు ఎవరూ రాకూడదు అని ఆదేశాలు జారీ చేసి, ఎందుకు వచ్చిన వాళ్లందరినీ ఎక్కడికక్కడ కట్టడి చేసే కార్యక్రమం ఎందుకు చేయాల్సి వచ్చింది? ప్రతిపక్ష నాయకుడు ప్రజల్ని కలవడానికి వెళ్లినప్పుడు గానీ, లేదా పార్టీ నాయకుల్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడుగానీ ఎందుకు ఇటువంటి ఆంక్షలు విధించాలి అని అడుగుతున్నా. మొన్న పొగాకు రైతులకు సంబంధించి పొదిలి వెళ్తే అక్కడ కూడా నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం.. పొగాకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. అలాంటి నేపథ్యంలో ఇద్దరు ఆత్మహత్యలు జరిగాయి. పర్చూరు, కొండెపిలో. ఇలాంటి పరిస్థితుల మధ్య అక్కడ జరుగుతున్న పరిస్థితుల మధ్య రైతులకు సంఘీభావంగా ప్రతిపక్ష నాయకుడు అక్కడికి వెళ్తే ఆ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటే.. దాదాపుగా 40 వేల పైచిలుకు ఆ కార్యక్రమంలో పాల్గొంటూ ఆ ప్రోగ్రామ్ జరుగుతున్నప్పుడు... 40 మందే.. ఎంచినా కూడా అంతకన్నా ఎక్కువ మంది కూడా కనపడరు. 40 మందితో నువ్వు.. 40 వేల మందితో జరిగే ప్రోగ్రామ్ మీద రాళ్లు వేయాలని ప్రయత్నం చేస్తావు. ఆశ్చర్యం కలిగించే విషయం అది. ఏం జరుగుతోంది? రైతుల సమస్యలు హైలెట్ కాకూడదా? రైతుల తరఫున ఎవరూ మాట్లాడకూడదా? రైతులకు సంఘీభావంగా ఎవరూ వెళ్లకూడదా? రైతుల సమస్యలనేవి ఎవరూ పట్టించుకోకూడదా? 40 వేల మంది, ప్రజలు రైతులతో జరిగే కార్యక్రమాన్ని నువ్వు 40 మంది చేత నువ్వు డిస్టర్బ్ చేయాలని ప్రయత్నం చేస్తావ్. ఇంకా రైతులు,



ప్రజలు సంయమనం పాటించారు కాబట్టే 40 వేల మంది 40 మంది మీద పడలేదు. ఒకవేళ పడి ఉంటే పరిస్థితులు ఏ మాదిరిగా ఉండేదో నేను చెప్పాల్సిన పని లేదు. ఎవరైనా ఊహించుకోగలరు. 40 మంది చేత గొడవ నువ్వు చేయిస్తావు. ఉల్టా రైతుల మీద నువ్వే కేసులు పెడతావు. నేను అడుగుతున్నా చంద్రబాబును. ఎందుకు ఇంత భయపడుతున్నావు. ఎందుకింత అసహనం.

ప్రజల సమస్యల పట్ల ఎవరైనా కూడా గొంతు విప్పితే చాలు.. చంద్రబాబు నాయుడు నోట్లో నుంచి వచ్చే మాటలు ఏ స్థాయిలో ఉన్నాయంటే.. భూ స్థాపితం చేస్తాడంట. ఆశ్చర్యం కలిగించే మాటలు. 76 ఏళ్ల వయసులో ఉన్న ఆయన.. ఒక ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఉన్న వ్యక్తి ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిని భూస్థాపితం చేస్తాడంట. ప్రతిపక్ష నాయకుడి పేరు ఎత్తి భూస్థాపితం చేస్తాడంట. ఆ ఎల్లో మీడియాకు సంబంధించిన ఓనర్ అడుగుతాడు.. ఎప్పుడు భూస్థాపితం చేస్తావని, ఈయన అదిగో మొదలు పెట్టేశాను, చేస్తున్నాను, త్వరలో చేసేస్తాను అంటాడు. ఆశ్చర్యం.. 76 ఏళ్ల ముసలాయన ఈయన. ఈ వయసులో రెడ్ బుక్ రాజ్యాంగ పాలన ఏమిటి, ఈ బెదిరింపులేమిటి? వాడ్ని తొక్కుతా, వీడ్ని తొక్కుతా అన్న మాటలేమిటి? నిజంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి జరిగిన పరిస్థితికి గానీ, ఈ లిక్కర్ కేసులో జరుగుతున్న దర్యాప్తు ప్రక్రియ గానీ ఇవన్నీ కూడా చూస్తే సామాన్యుడు ఎవడూ బతకలేడు. ఎవిడెన్స్ అనేవి నువ్వు క్రియేట్ చేస్తున్నావు, మాన్యుఫాక్చర్ చేస్తున్నావు. ఈ మాదిరిగా తప్పుడు సంప్రదాయానికి నువ్వు నాంది పలికితే రేపొద్దున వ్యవస్థ బతుకుతుందా? నక్సలిజం అనేది ఇట్లాంటి దాంట్లో నుంచే పుడతాది. సామాన్యుడి మీద ఇట్లాంటివి ఎవడైనా ప్రదర్శిస్తేనే నక్సలిజం అనేది పుడుతుంది. కుప్పం నియోజకవర్గంలో ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొట్టినా దిక్కులేకుండా పోయింది. సాక్షి కార్యాలయాలపై టీడీపీ నేతలు పక్కా ప్రణాళికతో దాడులు చేశారని ధ్వజమెత్తారు.

### తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం?: వైఎస్ జగన్

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ అంశంతో తనకేంటి సంబంధమన్నారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తన ఫోన్‌ను దగ్గరి వాళ్లు ట్యాపింగ్ చేశారని షర్మిల చేసిన వ్యాఖ్యలపై.. మీడియా అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ స్పందించారు. పక్క? రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌తో తనకు సంబంధమేంటన్నారు వైఎస్ జగన్. 'ఫోన్ ట్యాపింగ్ ఎవరు చేశారు?, కేసీఆర్ ప్రభుత్వం.. షర్మిలమ్మ ఫోన్ ట్యాప్ చేసిందా?, అప్పట్లో ఆమె తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెట్టింది కాబట్టి చేశారేమో.. చేశారో, లేదో నాకేం తెలుస్తుంది. ఆ ఫోన్ ట్యాపింగ్‌కు నాకు ఏం సంబంధం?' అని వైఎస్ జగన్ ప్రశ్నించారు. గురువారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడారు. రాష్ట్రంలో దిగజారిన లాండ్ ఆర్డర్, పాలన వైఫల్యాలు, మోసాల మధ్య చంద్రబాబు పాలన కొనసాగుతోందని మండిపడ్డారు. దీనిలో భాగంగా మీడియా అడిగిన ప్రశ్నకుల సమాధానమిచ్చారు వైఎస్ జగన్.

### నేను పరామర్శకు వెళ్లడం తప్పా?

పల్నాడు జిల్లాలో నిన్నటి నా పర్యటన. మా పార్టీకి చెందని ఉప సర్పంచ్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంటే, నేను పరామర్శకు వెళ్లాను. దానిపై నాగమల్లేశ్వరరావు కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చినా, కేసు నమోదు చేయలేదు. నేను వారిని పరామర్శించడం కోసం వెళ్లడం తప్పా? వారు మా పార్టీ నాయకులు. నేను అక్కడికి పోకుండా కర్ఫ్యూ పరిస్థితి తీసుకురావడం తప్పు కాదా? నేను వెళ్లిన ఇంటి యజమానిపై కేసు పెట్టడం తప్పు కాదా? ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం. ఇంతకన్నా ఘోరం మరొకటి ఉండదు.

ఎవరు ఆ సమస్య సృష్టిస్తున్నారు?

నా పర్యటనలో శాంతి భద్రతల సమస్య ఎవరు సృష్టిస్తున్నారు. రైతుల దగ్గరకు పోయాను. పరామర్శించాను. అందులో తప్పేమిటి?

నన్ను అడ్డుకోవాలని చూడడం ఎందుకు? ఎందరు రావాలో చెప్పడానికి నువ్వు ఎవరు? నన్ను చూడడానికి ప్రజలు రాకుండా అడ్డుకోవడం ఎందుకు? వారికి భోజనం పెడుతున్నావా?

నా అభిమానులు. నా పార్టీ కార్యకర్తలు వస్తే, నీకేం బాధ?

నేను సమస్యలపై పోరాటం మొదలు పెట్టేవరకు ఆయన స్పందించడం లేదు. రైతుల దగ్గరకు నేను వెళ్తేనే కదా, ఆయన స్పందించలేదు. నేను రైతులను పరామర్శిస్తే, మీకేం బాధ?

అసలు నీవు సమస్యలు పరిష్కరిస్తే, నేను వెళ్లాల్సిన అవసరం ఏముంది?

ఆ అబ్బాయి టీడీపీ సభ్యుడు

నిన్నటి పోస్టర్ల ప్రస్తావన. అది పుష్ప సినిమా డైలాగ్. అది పెట్టినా తప్పేనా? ఆ ఫ్లెక్సీ పెట్టిన యువకుడు టీడీపీ సభ్యుడు. ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. అంటే, టీడీపీకి చెందిన వ్యక్తి, యువకుడికి కూడా చంద్రబాబుపై కోపం వచ్చింది. అందుకే రప్పా రప్పా కోస్తాను అన్నాడు. ఏ పథకాలు లేవు. అంతా మోసం. అందుకే టీడీపీ వారిపై ఆక్రోశం చూపుతూ ఫోటోలు, ఫ్లెక్సీల ప్రదర్శన. టీడీపీ కార్యకర్త, సభ్యుడు.. మన కార్యక్రమంలో పాల్గొని, టీడీపీ వారినే రప్పా, రప్పా నరుకుతా అన్నాడు' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## ఏడాదిలో సాధించిన విజయాలు..



**అమరావతి:** ఏడాది పాలన, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రగతి నివేదిక పేరుతో లేఖ విడుదల చేశారు. ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, సుదీర్ఘ రాజకీయం అనుభవం కలిగిన నాయకుడు, సీఎం చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.ద

## దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా?



**శ్రీకాకుళం:** వైవీ సుబ్బారెడ్డి వద్ద ట్యాప్ అయిన తన ఆడియో ఉందని, ఇది నిజమో కాదో.. వైవీ సుబ్బారెడ్డి అతని కుటుంబసభ్యుల మీద ప్రమాణం చేసి నిజం చెప్పాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వైవీ చేతికి ఆ ఆడియో ఎలా వచ్చిందో విచారణకు పిలిచి ప్రశ్నించాలని, ట్యాపింగ్‌లో నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై ఆమె శ్రీకాకుళంలో మీడియాతో మాట్లాడారు. "కేసీఆర్, జగన్ ఆనాడు నీచ రాజకీయాలు చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్ చేశారు. నేను ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదని నాపై నిఘా పెట్టారు. నేను ఎవరిని కలుస్తున్నానో గ్రహించి నాకు మద్దతు ఇవ్వకుండా పెద్ద పెద్ద నాయకులను ఆపేశారు. ఇదంతా ఫోన్ ట్యాపింగ్ చేసి జరిపిన కుట్రనే. సుబ్బారెడ్డి చేతిలో నా ఆడియో ఉంది. స్వయంగా నేనే విన్నా. ఆస్తుల విషయంలో కుట్రలు పన్ని సుబ్బారెడ్డితో జగన్ అబద్ధాలు చెప్పించారు. రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారాయి కాబట్టి ఫోన్ ట్యాపింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో విచారణ జరుగుతోంది. చంద్రబాబుకి అనుకూలంగా మాట్లాల్సిన అవసరం నాకు లేదు. జగన్ తీరు అలీబాబా 40 దొంగల మాదిరిగా ఉంది. ఇంత చేసిన జగన్‌కు ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు అంటే ఎలా? దొంగలు ఎక్కడైనా దొంగతనం చేశామని ఒప్పుకొంటారా? ఫోన్ ట్యాపింగ్ కేసులో సుబ్బారెడ్డిని కూడా పిలిచి విచారణ జరపాలి. ఫోన్ ట్యాపింగ్ నా వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమే అవుతుంది. నా ఫోన్ మాత్రమే అని భావించాను.. వందల మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఇప్పుడే తెలుస్తుంది. అందరికీ న్యాయం జరగాలి"అని షర్మిల అన్నారు.

## బనకచర్ల చుట్టూ రాజకీయం

-మొదటిపేజీ తరువాయి



బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాధమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ

# రెన్యూవల్ చేసే వరకు ఉద్యమిస్తాం







- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- పాదయాత్ర చివరి రోజు అడుగడుగునా పోలీసుల అడ్డంకులు
- కళ్యాణదుర్గంలో విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్దకు వెళ్లనీయని వైనం
- టీ సర్కిల్ సమీపంలో పాదయాత్రను ముగించిన తలారి రంగయ్య

**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం, జూన్ 19 :** ఆర్డీటీ పరిరక్షణ కోసం మాజీ ఎంపీ తలారి రంగయ్య నాయకత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేపట్టిన 'సేవ్ ఆర్డీటీ' పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. చివరి రోజు గురువారం కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం పట్టణంలోని ఆర్డీటీ ఆస్పత్రి వరకు పాదయాత్ర జరగాల్సి ఉండగా పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. చివరకు ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించేందుకు సైతం పోలీసులు అనుమతించలేదు. గూబనపల్లి నుంచి కళ్యాణదుర్గం శివారుకు చేరుకోగానే పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి బైపాస్ మీదుగా వెళ్లాలంటూ అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగి కాసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ తర్వాత టీ సర్కిల్ మిట్ట సమీపంలో ప్రజలను ఉద్దేశించి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ నేతలు ఉమామహేశ్వరనాయుడు, తిప్పేస్వామి ప్రసంగించారు. పాదయాత్రను చివరి రోజు కూడా అడ్డుకోవడంపై వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఆర్డీటీ సంస్థ దళిత, గిరిజన, దివ్యాంగులు, పేదవర్గాలకు ఐదున్నర దశాబ్ధాలుగా సేవలు అందించిందని.. అలాంటి సంస్థకు కష్టం వస్తే ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలన్నారు. కానీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మాత్రం ఆ దిశగా ఆలోచన చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ, 14 ఎమ్మెల్యే స్థానాలను గెలిపిస్తే ఆర్డీటీకి వచ్చిన ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. తలారి రంగయ్య పాదయాత్ర ప్రారంభించాక అధికారాన్ని అడ్డంపెట్టుకుని అనేక అవాంతరాలు సృష్టించారని, కానీ అవేవీ పాదయాత్రను అడ్డకోలేకపోయాయని గుర్తు చేశారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాదయాత్రలో భాగస్వాములై ఆర్డీటీ సంస్థ ప్రాధాన్యతను తెలియజేశారని చెప్పారు. ఆర్డీటీకి ఏడాదిగా ఎఫ్‌సీఆర్‌ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) రెన్యూవల్ చేయకపోవడంతో సంస్థ మనగడకు ప్రమాదం వస్తోందని.. చివరకు ఇతర దేశాల్లో సేవలు కొనసాగించుకునే ఆలోచనలు ప్రారంభం అయ్యాయన్నారు. ఐదున్నర దశాబ్ధాలుగా విద్య, వైద్యపరంగా ఆర్డీటీ సేవలు అమూల్యమని చెప్పారు. కళ్యాణదుర్గం, బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆస్పత్రుల్లో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల హృదయాల్లో ఆర్డీటీ నిలిచిపోయిందన్నారు. "ఏడాదిగా ఆర్డీటీ మనుగడకు ముప్పు వచ్చింది. దీని వల్ల మాంఛూ ఫెర్రర్‌కో.. అన్నే ఫెర్రర్‌కో నష్టం జరగదు. అంతిమంగా నష్టపోయేది ప్రజలే" అని చెప్పారు. ఆర్డీటీ సమస్యను కేంద్రానికి విన్నవించినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రజలు స్వచ్ఛందంగా వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారని చెప్పారు. బీజేపీ, టీడీపీ, జనసేనకు ఓటేసి గెలిపించినా ప్రజాప్రతినిధులు మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. గతంలోనే తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఆర్డీటీ కోసం బైక్ ర్యాలీ చేపట్టామని, అయినా కేంద్రంలో కదలిక రాలేదన్నారు. అందుకే ఈనెల 4వ తేదీ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజాబలంతో పాదయాత్ర కొనసాగిందన్నారు. పాదయాత్ర ప్రారంభం అవగానే "పాదయాత్ర ముగిసేలోగా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ వస్తుంది. రంగయ్యకు, కార్యకర్తల కాళ్లకు నొప్పులు వస్తాయి" అంటూ ప్రజాప్రతినిధులు వ్యంగ్యంగా మాట్లాడారని గుర్తు చేశారు. 16 రోజులు గడిచినా అతీగతీ లేదన్నారు. పాదయాత్ర ప్రారంభం సమయంలోనే రాజకీయాలకు అతీతంగా కలిసిరావాలని కోరామని, అయినా స్పందించలేదన్నారు. విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గంలోని ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తామని కోరితే పోలీస్ దొరలు అడ్డుకున్నారని మండిపడ్డారు. శాంతిభద్రతల సమస్య రాకుండా ఊరు బయట బహిరంగ సభ పెట్టుకుంటామని చెప్పినా అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సమాంతంగా ఆర్డీటీ సంస్థ సేవలు అందించిందని, ఏటా రూ.300 కోట్ల నిధులను ఖర్చు చేస్తోందని చెప్పారు. "55 ఏళ్లుగా ఆర్డీటీతో మనం సేవలు చేయించుకుని ఈ రోజు ఆ సంస్థకు కష్టం వస్తే ఊరుకుందామా? అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జిల్లానే మాకు కులం.. పేదవర్గాలే మా మతం. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతం రంగు పూసి ఆర్డీటీని మూసివేయిస్తాం అంటే చూస్తూ ఊరుకోం. చంద్రబాబు చెబితే కేంద్రం వినదా? ప్రధాని, హోంమంత్రి పట్టించుకోరా? ఆర్డీటీ సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవచూపాలి. లేనిపక్షంలో వివిధ రూపాల్లో శాంతియుతమార్గంలోనే ముందుకెళ్తాం. ఈ రోజు ముగిసింది పాదయాత్ర మాత్రమే. మా పోరాటం కాదు..! కేంద్రం మెడలు వంచేలా ఆర్డీటీ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు.

# సేవ్ ఆర్డీటీ ర్యాలీను విజయవంతం చేయండి





**అనంతలో 22న క్రికెటర్ల ర్యాలీ**

**జిల్లాలోని క్రికెటర్లు అందరూ ఆర్డీటీకి అండగా నిలబడదాం**

**అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో సీనియర్ క్రికెటర్ల సమావేశం**

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధిఅనంతపురం జూన్ 19:** అనంతపురం జిల్లా సీనియర్ క్రికెటర్ల సమావేశం ఈ రోజు ఉదయం నీలం సంజీవరెడ్డి స్టేడియంలోని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సీనియర్ క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు భీమలింగరెడ్డి, షాబుద్దిన్, సురేష్, రవీంద్రనాథ్ రావు, కమలాకర్ నాయుడు, సీతా రామరావు, చంద్రమోహన్ రెడ్డి, శ్రీధర్, మహేష్, మురళి, యుగంధర్ రెడ్డి, విజయరాజు తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ క్రికెటర్లు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ విద్య, వైద్యం, క్రీడరంగాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని ముఖ్యంగా క్రికెట్ కు ఎంతో సహకారాన్ని అందించారని కానీ ఇప్పుడు ఆర్డీటీ సంస్థ ఎఫ్.సి.ఆర్.ఏ ఉచ్చులో బిగుసుకుందని ఈ కష్టకాలంలో జిల్లాలోని క్రికెటర్లు అందరూ కలసి ఆర్డీటీకి అండగా నిలవాలని తీర్మానించారు. "సేవ్ ఆర్డీటీ" కార్యక్రమానికి మద్దతుగా జిల్లాలోని క్రికెటర్లు అందరూ జూన్ 22 ఆదివారం భారీ ఎత్తున ర్యాలీని నిర్వహించాలని తీర్మానించారు. జూన్ 22 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుంది తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ర్యాలీని కొనసాగిస్తున్నామని కలెక్టర్ కార్యాలయం ఎదుట వున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం దగ్గర ర్యాలీ ముగింపు సభ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు సేవ్ ఆర్డీటీ ర్యాలీను జిల్లాలోని క్రికెటర్లు అందరూ కలసి విజయవంతం చేయాలని కోరారు.




## ధర్మవరం లో శ్రీ రాహుల్ గాంధీ 55 వ జన్మదినవేడుకలు...

**ముఖ్య అతిథి తుంపర్తి పరమేష్**

**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19:** లోక్ సభ ప్రతిపక్ష నేత, భావి భారత ప్రధాని, జన నాయక్ శ్రీ రాహుల్ గాంధీ గారి 55 వ జన్మదినం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో "కేక్ కటింగ్" కార్యక్రమం చేయడం జరిగింది.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో.. గర్భిణీ మహిళల కు బ్రేడ్డు కాయలు పంచడం జరిగింది.. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ గారిని అఖండ భారతదేశానికి ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా.. పీసీసీ శ్రీమతి షర్మిల రెడ్డి అధ్యక్షతన.. సీనియర్ నాయకులు శ్రీమతి ఉమా అక్కగారు మరియు డీసీసీ ఇనాయతుల్లా ల సహకారంతో ముందుకు నడిపిస్తామని తెలియజేస్తున్నాముఈ కార్యక్రమం లో నాయకులు షమి ఉల్లా, తాహిర్, మునాఫ్, సాయిరాజు, ప్రసాద్, %చీూఖ×% గణేష్, ఫరూక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు




## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయండి: నారా లోకేశ్



**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేశ్ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్తో భేటీ అయ్యారు. ఈ భేటీలో నారా లోకేష్ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించాలని ఆయనను కోరారు. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఎపి రాజధానికి రావడానికి 500 కి.మీ.కు పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచి చేయాలని విన్నవించారని వారికి న్యాయం చేయాలని తెలిపారు.

## అన్యాక్రాంతమైన మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీన పరుచుకోండి

**ఎల్.సి.కె పురంలో మున్సిపల్ రిజర్వ్ స్థలంలో నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ లను వెంటనే మున్సిపాలిటీ వారు స్వాధీన పరుచుకోవాలి**

**మున్సిపల్ కమిషనర్ కు తెదేపా నాయకులు వినతి పత్రం!**




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ రిజర్వ్ స్థలాలను, రెవెన్యూ రిజర్వు స్థలాలను పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టుకున్నారని తక్షణమే వాటిని స్వాధీనం పరుచుకోవాలని పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ని కోరారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ను కలిసి ధర్మవరం పట్టణంలో గత వైసిపి ప్రభుత్వం హయాంలో కబ్జాలకు గురైన స్థలాలను వాటి సర్వే నెంబర్లతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ధర్మవరం పట్టణం 626 సర్వేనెంబర్ ఎల్ సి కె పురంలో కబ్జాకు గురై కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించిన మున్సిపల్ రిజర్వు స్థలాన్ని వెంటనే స్వాధీన పరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ని తెదేపా నాయకులు కోరారు అదేవిధంగా పై సర్వే నెంబర్లు గల మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని కబ్జా చేసినట్లు గౌరవ హైకోర్టు కి కూడా వెళ్లడం జరిగిందని, హైకోర్టులో కూడా అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి, అదేవిధంగా మున్సిపల్ శాఖ మాత్యులు పొంగూరు నారాయణ గారికి కూడా వినతిపత్రం సమర్పించడం జరిగిందని వాటిపై విచారణ జరిపి తక్షణమే సంబంధిత మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని సీఎంఓ నుండి జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు రావడం జరిగిందని వాటిపై ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారి గారికి విచారణ జరిపి తగు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించడం జరిగిందని వాటిపై విచారణ జరిపిన అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి గారు అయినటువంటి వెంకట శివారెడ్డి గారు తక్షణమే మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు ఇచ్చినట్లు తెదేపా నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. పైవాటిని అన్నింటిని పరిశీలించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే విచారణ జరిపి మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బిఈ కార్యక్రమం లో ధర్మవరం టీడీపీ నాయకులు పట్టణం అధ్యక్షులు పరి సే సుధాకర్, జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, 35 వార్డు ఇంచార్జి బీమనేని ప్రసాద్ నాయుడు, రామకృష్ణ గోసలశ్రీ రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాపవరం వైసిపి కార్యకర్త ఇంట్లో పంక్షన్ కి హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 19:** బిక్కవోలు మండలం కాపవరం గ్రామం శివారు గంగులూరి పాకలు ఒకటవ వార్డు సభ్యులు గంగూలూరి సూరిబాబు కుమార్తె పుష్పావతి వేడుక గంగలూరి పాక లో జరిగిన పుష్పవతి వేడుకకు హాజరై వధువుని ఆశీర్వదించిన అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . వారితో పాటు పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) (బిక్కవోలు మండల కన్వీనర్), సత్యం శెట్టి వెంకటరమణ (గ్రామ సర్పంచ్), మారెళ్ళ భీష్మడు (ఎంపీటీసీ సభ్యులు), కోసన గోపాలకృష్ణ (ఉప సర్పంచ్), చవలా సూర్యనారాయణ (మాజీ సర్పంచ్), ఈలి నారాయణరావు, కర్రి గంగరాజు (మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు), సత్యం శెట్టి రాజు తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్, ఆలూరు సాంబశివరెడ్డి



ఇవాళ అమరావతి తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ వారి వెంట ఆంధ్రప్రదేశ్ మాజీ విద్య శాఖ సీఈవో ఆలూరు సాంబశివరెడ్డి , వైయస్సార్సీపి నియోజవర్గ యువ నాయకులు సాకే రుత్విక్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అనంత రైతులకు ప్రోత్సహిస్తే ఎలాంటి పంటలనైనా పండిస్తారు

ఇందుకు ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి మండలం చెర్లోపల్లిలో బార్హి రకం ఖర్జూరం పంట పరిశీలన

సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని సాగు చేయడంపై ప్రసంశలు

ప్రభుత్వం 33శాతం సబ్సిడీ కల్పిస్తుందన్న ఎమ్మెల్యే సునీత



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 19:** ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు సహకారమందిస్తే ఎలాంటి పంటలనైనా పండించగలరని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు అని ఆమె తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప కుటుంబ సభ్యులు సాగు చేసిన బార్హి రకం ఖార్జుర మొక్కలను ఆమె పరిశీలించారు. పంట గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పంట ఏ రకం, దిగుబడులు ఎంత వస్తాయి వంటి వాటి గురించి ఆరా తీశారు. బార్హి అనేది సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని ఒక మొక్కను 3వేల 6వందలకు రవాణాతో కలిపి కొనుగోలు చేసినట్టు రైతు తెలిపారు. ఒక ఎకరానికి 75మొక్కలు నుంచి 100 మొక్కల వరకు నాటుతారని.. ఒక ఎకరానికి 5.40లక్షల పెట్టుబడి వస్తుందన్నారు. 3సంవత్సరాలకు కాపు కు వస్తుందని.. కాపుకు వచ్చాక ఎక్స్ పోర్ట్ ద్వారా ఒక ఎకరా పంటకు 3లక్షలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ఈసందర్భంగా రైతు నారాయణప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఎడారి ప్రాంతంలో పండించే పంటలను కూడా ఇక్కడ పండించడం చాలా అభినందనీయమన్నారు. ఈ రకం ఖర్జూరం తియ్యగా, మెత్తగా ఉండటం వలన మంచి గిరాకీ ఉంటుందన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి, క్రిష్ణగిరి, పావగడ తాలూకా నాగేపల్లి దగ్గర సుమారు 4వేల ఖర్జూర మొక్కలు ఫామ్ టిస్ ఫామ్ పేరుతో సాగుచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా 33శాతం సబ్సిడీ సౌకర్యం కల్పించడానికి అంగీకరించిందని వివరించారు. రైతులు సాంప్రదాయ పంటలు కాకుండా ఇలా భిన్నంగా మంచి మార్కెట్ ఉన్న పంటలను పండించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....



# యోగాంధ్ర లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనండి

21వ తేదీ టేక్కె మార్కెట్ యార్డులో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**అంకుశం న్యూస్ నంద్యాల్ జూన్ 19:** ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని,



నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచు - కోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి కంటి విభాగ సామాగ్రి అందజేత... స్పందన హాస్పిటల్ డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా.



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని కంటి విభాగానికి అవసరమైన సామాగ్రిని స్పందన ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సుమారు 40 వేల రూపాయలు విలువచేసి విజన్ చార్టర్, ట్రయల్ ఆప్టికల్ బాక్స్, డైరెక్ట్ ఆప్తాల్మిక్ స్కోప్, కలర్ విజన్ చార్ట్, నియర్ విజన్ చార్ట్ తదితర కంటి సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ మాధవి కు అందజేశారు. ఈ సందర్భంగా బషీర్, సోనియా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వందలాదిమంది రోగులు వస్తుంటారని, అందులో భాగంగా కంటికి సంబంధించినటువంటి ఈ సామాగ్రి డాక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సామాజిక సేవలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని తాము చేపట్టడం జరిగిందని తెలిపారు. తదుపరి సూపర్డెంట్ డాక్టర్ మాధవి, ఆసుపత్రి వైద్యులు స్పందన హాస్పిటల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉదయభాస్కర్, ప్రభుత్వ వైద్యులు నజీర్, రాముడు,హరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర్ ఫెర్రర్ కు ఘనంగా నివాళులు

ఆర్ డి టి సేవా కార్యక్రమాలను పునరుద్దించండి.

. శ్రీ సాయి రూరల్ విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య.






**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 19 :**ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి లో గల ఆర్ డి టి సంస్థ యొక్క సేవా కార్యక్రమాలను పునరుద్దించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం ఫాదర్ ఫెర్రర్ వర్థంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని శ్రీ సాయి రూరల్ విభిన్న ప్రతిభావంతుల మండల సమైక్య కమిటీ వారు ఆర్డిఓ మహేష్ కు, తాసిల్దార్ సురేష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ ఏర్పడి 50 సంవత్సరాలు పైగా అయ్యిందని బడుగు బలహీన వర్గాల వారికి వెనుకబడిన వికలాంగుల అభివృద్ధి కొరకు ఎన్నో కార్యక్రమాలను ఆర్డిటి సంస్థ చేపట్టి వారి అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. ఆర్ డి టి సంస్థ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా సేవలు చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా వికలాంగులకు ఆత్మస్థైర్యం ,మనోధైర్యం నింపుతూ వికలాంగుల జీవితాలలో వెలుగులను ఆర్డిటి సంస్థ నింపుతున్నదని తెలిపారు. ఇలాంటి తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఏ ఆర్ ఏ నిధులను నిలుపుదల చేయడం వలన రాబోయే కాలంలో అందరూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. విద్యా, వైద్య జీవనోపాదులు తదితర రంగాలలో ఆర్డిటి మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్దించాలని, తద్వారా వికలాంగుల జీవితాలలో వెలుగు నింపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య నాయకులు ఈశ్వరమ్మ, ఈశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, నల్లప్ప, చంద్రయుడు, విష్ణుమూర్తి ,చంద్రశేఖర్, రేణుకమ్మ, కాంతమ్మ , కేసప్ప, ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్ప కర పత్రాలను ఇంటిఇంటికి వెళ్ళి అందచేసిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 19:** అనపర్తి మండలం రామవరంలో వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సూపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా "వికసిత భారత్ సంకల్ప" కర పత్రాలను ఇంటిఇంటికి వెళ్ళి మహిళలకు, గ్రామస్థులకు అందచేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర. ఈకార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ, అనపర్తి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్ఆర్‌సీపీ అనపర్తి మండల పదవులు పొందిన యువకులను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 19:** అనపర్తి మండలంలోని కుతుకులూరు గ్రామానికి చెందిన గొలుగూరి సురేంద్ర రెడ్డి కి అనపర్తి మండలం యువజన విభాగం అధ్యక్షుడిగా,సత్తి సుబ్బారెడ్డి అనపర్తి మండల పంచాయితీ రాజ్ విభాగం కార్యదర్శిగా, సబ్బెళ్ళ నాగిరెడ్డి (జూనియర్) అనపర్తి మండలం విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) ద్వారా నూతనంగా నియమితులైన సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ శ్రీ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీ సబ్బెళ్ళ నాగిరెడ్డి , వార్డు సభ్యులు, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపసభాపతి రఘురామకృష్ణం రాజును మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని



**కనిగిరి జూన్ 19 అంకుశం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును గురువారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దారపనేని రఘురామకృష్ణం రాజు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడలోని తన స్వగృహంలో అల్పాహార విందుకు హాజరుకావాలని ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు తప్పకుండా వస్తానని తెలిపారని దారపనేని పేర్కొన్నారు.

## నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన రాజ్యసభ సభ్యులు పిల్లి బోస్, ఎమ్మెల్యే వేగుళ్ళ





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 19:** మండపేట పురపాలక సంఘ పరిధిలో 2వ వార్డు నందు నిర్మాణ దశలో ఉన్నటువంటి నూతన ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను బుధవారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. ఈ సంధర్బంగా సదరు ఆసుపత్రి భవనం నందు నిర్మాణం పూర్తి దశలో ఉన్నటు వంటి గైనకాలజిస్ట్ విభాగపు పనులు, ఇంకనూ నిర్మాణ దశలో ఉన్నటువంటి ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు గాను అంచనా లపై ఏ పి ఎం ఎస్ ఐ డి సి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ వైసీపీ నాయకులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, మండపేట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతరావు, మేడింటి సూర్యప్రకాష్, పాలచర్ల శిరీష్, శెట్టి రవి, వాదా ప్రసాదరావు, మున్సిపల్ అధికారులు, తదితర్లు పాల్గొన్నారు.

## అనపర్తి - అర్తమూరు రహదారి నిర్మాణం శంఖుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 19:** అనపర్తి నుండి మండపేట మండలం అర్తమూరు వరకు రూ.1 కోటి 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించే బీటీ రోడ్ కు బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు , అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పాలకమండలి మాజీ సభ్యులు పడాల సుబ్బారెడ్డి, తాపేశ్వరం పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు పడాల రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ కర్రి సత్యనారాయణ రెడ్డి, పొలమూరి నీటి సంఘం అధ్యక్షులు చిర్ల ఆదిరెడ్డి, కుతులూరు నీటి సంఘం ఉపాధ్యక్షులు మల్లిడి సత్తిరెడ్డి పాల్గొన్నారు.